సామాజిక తనిఖీలకు సిద్ధం

- మూడేళ్ల అనంతరం నిర్వహణ
- రూ.9 కోట్ల విలువైన పనులు
- ఫైళ్లు సిద్ధం చేస్తున్న అధికారులు
- మరో వారంలో తనిఖీలు షురూ


రికార్డులు సిద్ధం చేస్తున్న ఈజీఎస్ సిబ్బంది

గన్నేరువరం: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులను సామాజిక తనిఖీకి సంబంధిత రికార్డులు సిద్ధం చేయడంలో ఈజీఎస్ అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. మండలం ఏర్పాటు నుంచి ఇది రెండో సామాజిక తనిఖీ. చివరిగా 2020 మార్చిలో నిర్వహించారు. మళ్లీ మూడేళ్ల తర్వాత తనిఖీ చేపట్టనున్నారు. ఉపాధి హామీ పథకంలో మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో మూడేళ్లలో సుమారు రూ.9 కోట్ల విలువైన పనులను కూలీలు, మెటీరియల్స్ చేపట్టారు.

ఇదీ పరిస్థితి..

వలసలు నిరోధించేందుకు కేంద్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లోని కూలీలకు పనులు కల్పించడమే ముఖ్య ఉద్దేశం. ఈ పథకంలో ఏయే పనులు చేపట్టారు.. పనులు ఎంత వరకు జరిగాయి, కూలీలకు డబ్బులు అందాయా లేదా అనే దానిపై క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు పరిశీలిస్తారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఈ మూడేళ్లలో చెరువులు, కుంటల్లో పూడికతీత, జంగల్ కటింగ్, హరితహారంలో మొక్కలు నాటడం, వాటి పర్యవేక్షణ, మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, కల్లాల నిర్మాణాలు, రైతుల భూములను చదును చేయడం, చేపల పెంపకం చెరువులు, పశువుల పాకలు, వన నర్సరీల్లో మొక్కలు పెంపకం, అలాగే సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టారు.

రూ. 9 కోట్ల పనులు

మండలంలోని 2020–21లో కూలీలతో రూ. 84,39,872 విలువగల పనులు, మెటీరియల్స్‌తో రూ.36,07,642 విలువ పనులు చేపట్టారు. మొత్తం రూ.1,20,47,514 కోట్ల పనులు చేపట్టారు. 2021–22లో కూలీలతో రూ.3,66,50,091 కోట్ల విలువ పనులు, మెటీరియల్స్‌తో రూ.1,08,84,192 విలువ పనులతో మొత్తం రూ.3,77,38,510 పనులు చేపట్టారు. 2022–23లో రూ.2,98,62,950 విలువ పనులను కూలీలతో, మెటీరియల్స్‌తో రూ.70,7481 విలువ పనులతో మొత్తం రూ. 3,05,70,431 కోట్ల పనులు చేపట్టారు. ఈ మూడేళ్లలో రూ.7,49,52,913 పనులు కూలీలతో, రూ. 1,51,99,315 కోట్ల పనులను మెటీరియల్స్‌తో మొత్తం రూ.9,01,52,228 కోట్ల పనులను చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో ఎంతవరకు పనులు జరిగాయి, కూలీలకు చెల్లింపులు, తదితర వాటిపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో గుర్తిస్తారు.

చెరువు, కుంటల్లో ఎలా..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండాయి. ఆయా చెరువులు, కుంటల్లో చేసిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉండగా ఎలా సాధ్యమనేది ఉత్పన్నమయ్యే ప్రశ్న. మొక్కలు పెంపకానికి గుంతలు తవ్వడం, నాటిన మొక్కలు సైతం గుర్తించడం సవాల్‌గా మారనుంది. కల్లాల నిర్మాణాల్లో భారీగా అవకతవకలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. వీటిపై సామాజిక తనిఖీ బృందం ఎంతవరకు వాస్తవాలు గుర్తిస్తుందో తెలియాల్సి ఉంది.

బృందాలవారీగా తనిఖీలు



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 2020 నుంచి 2023 వరకు 16 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసేందుకు వారం రోజుల్లో సామాజిక తనిఖీ బృందం మండలానికి రానుంది. పనులకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేస్తున్నాం. గ్రామాల్లో బృందాల వారీగా తనిఖీ చేపడుతారు. గ్రామ సభల అనంతరం మండల పరిషత్ సామాజిక తనిఖీ చేపట్టిన పనులను పూర్తిస్థాయి నివేదికను వెల్లడిస్తారు.

– స్వాతి, ఎంపీడీవో, గన్నేరువరం

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి పూజలు


పూజలు చేస్తున్న మహిళలు


కందుగులలో..

మానకొండూర్ : శ్రావణమాస మొదటి శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారికి, మహిళలు ఉదయాన్నే ఆలయాల్లో భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండలంలోని గట్టు దుద్దెనపల్లిలోని ప్రసన్నాంజనేయ దేవాలయంలో అర్చకులు కుంకుమ పూజలు నిర్వహించారు. సుమారు వందమంది మహిళలు పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీశ్ రెడ్డి, అర్చకులు మురళీధర్ శర్మ, రాజేశ్, ఎంపీటీసీ నర్సింగరావు, ట్రస్ట్ సభ్యులు గోపాల్‌రావు, శంకరలింగం, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

రామడుగు: మండలంలోని పలు గ్రామాల్లోని దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ పూజలను ఘనంగా జరుపుకున్నారు. గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో వరలక్ష్మీ పూజా కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బీజేపీ నాయకుల అరెస్టు


పోలీస్‌స్టేషన్ వద్ద నాయకులు

హుజూరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీజేపీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించగా పట్టణంలో బీజేపీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఇల్లందకుంట: సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, మట్ట పవన్‌రెడ్డి, బక్కతట్ల రాజన్న, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, గుడికందుల రమేశ్, అజయ్, సతీశ్ యాదవ్, కోమల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సతీశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం : కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పోలీసులు మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండల అధ్యక్షుడు అనిల్, నాయకులు సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, కొమురయ్య, సంపత్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

✦సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

గన్నేరువరం: ఇంటింటా సంక్షేమమే పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ గూడెల్లి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ శుక్రవారం మండలంలోని పారువెల్ల శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, ఆర్ఎస్ఎస్ మండల కో ఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, సర్పంచ్ తీగల మోహన్‌రెడ్డి, మానసాదేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు రాములు, శంకర, ప్రభాకర్ డైరెక్టర్ రవిగౌడ్, నాయకులు న్యాత సుధాకర్, వెంకటరమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

✦భవన నిర్మాణ పనులు అడ్డగింత

శంకరపట్నం : మండలంలోని తాడికల్ సహకార సంఘ భవన నిర్మాణ పనుల లెక్కలు చెప్పడం లేదని సంఘం సభ్యులు పనులను అడ్డుకున్నారు. సంస్థలోని డబ్బులతో పాటు నాబార్డు నుంచి మంజూరైన నిధుల లెక్కలు చెప్పకుండా చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, సంస్థ వైస్ చైర్మన్ రమణారెడ్డితో పాటు ఎనిమిది సభ్యులు ఆరోపించారు. దీనిపై జిల్లా అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

✦నిరంతరం మున్సిపల్ అభివృద్ధి

జమ్మికుంట: మున్సిపల్ అభివృద్ధి నిరంతరం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులు, ఇతర బిల్లులు చెల్లింపులకు 25 అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ స్వప్నకోటి, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఈ వరుణ్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

✦ముందస్తు రాఖీ వేడుకలు

చొప్పదండి: చొప్పదండి మున్సిపాలిటీకి చెందిన మెప్మా రిసోర్స్ పర్సన్లు ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు వారు రాఖీలు కట్టారు. ప్రభుత్వం నుంచి రిసోర్స్ పర్సన్స్ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 7.60 లక్షలు మంజూరు కాగా వారికి ప్రొసీడింగ్‌ను అందజేశారు. రిసోర్స్ పర్సన్స్ యూనియన్ అధ్యక్షురాలు లక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

✦బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

జమ్మికుంట: బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ దొడ్డె మమత అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దంపల్లిలో మండల పరిషత్ 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.6లక్షలతో డ్రైనేజీ, రిటనింగ్ గోడ నిర్మాణం పనులు ప్రారంభించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

✦పాదయాత్ర

వీణవంక: హుజూరాబాద్ ఎమ్మెల్యేగా కౌశిక్‌రెడ్డి గెలవాలని జమ్మికుంట వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయం వరకు మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం పాదయాత్ర చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. నాయకులు సదాశివరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్‌రావు, ఎగ్గటి రఘుపాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులున్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిగురుమామిడి: మండలంలోని పలు గ్రామాల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీడీవో నర్సయ్య తెలిపారు. ఉదయం 10 గంటలకు మండలంలోని కొండాపూర్‌లో గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన, 11 గంటలకు సుందరగిరి నుంచి ఉల్లంపల్లి వరకు బీటీ రోడ్డుపనులకు శంకుస్థాపన, 11.30 గంటలకు ముదిమాణిక్యం క్రాస్ రోడ్డు నుంచి గ్రామం వరకు బీటీరోడ్డు నిర్మాణానికి, 11.45 గంటలకు రేకొండ నుంచి సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామం వరకు బ్రిడ్జి నిర్మాణంతో పాటు బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మండల కేంద్రంలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. ఆయాగ్రామాల్లో నిర్మించిన క్రీడా మైదానాలకు క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని ఎంపీడీవో పేర్కొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

హుజూరాబాద్‌రూరల్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అస్సాం రాష్ట్రంలోని సోనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కొన్వార్ అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస యోజనలో భాగంగా మండలంలోని చెల్పూర్‌లోని హనుమాన్ ఆలయ ఆవరణలో మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కోట్లాది రూపాయలను కేటాయిస్తుందన్నారు. మండల అధ్యక్షుడు రాముల కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, కార్యదర్శి బింగి కరుణాకర్, కార్యవర్గ సభ్యులు నర్ర శ్రీనివాస్ రెడ్డి, కేశిరెడ్డి విజేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



చిగురుమామిడి: మండలంలోని ఓగులాపూర్‌లో కరీంనగర్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్యశిబిరంలో 115 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఆర్డీవో ఈశ్వరయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి, వైద్యులు ఎంఎల్ఎన్ రెడ్డి, వార్డుసభ్యులు సంతోష్‌రెడ్డి, సత్తమ్మ, శాంతమ్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



చొప్పదండి: కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కర్నాటక లోని గుల్బర్గా రూరల్ ఎమ్మెల్యే బసవరాజు మట్టిముడ్ కోరారు. పట్టణంలోని ప్రైవేట్ సమావేశ మందిరంలో శుక్రవారం మండల బీజేపీ విస్తృతస్థాయి సమావేశం జరగగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సమావేశంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మేకల ప్రభాకర్ యాదవ్, బత్తుల లక్ష్మీనారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రవణ్‌కుమార్, మావురం సుదర్శన్ రెడ్డి, కోటేశ్, కిట్టుగౌడ్, సంపత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పుష్పగుచ్ఛం అందజేత

హుజూరాబాద్ : హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి టికెట్ కేటాయించడంతో శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపుపై చర్చించారు. ఈ సందర్భంగా వకుళాభరణం కృష్ణ మోహన్ రావు శాలువాతో పాడి కౌశిక్ రెడ్డిని సన్మానించారు.

ఏసీపీని కలిసిన ఎంఐఎఫ్ నాయకులు

హుజూరాబాద్ : బదిలీపై హుజురాబాద్‌కు వచ్చిన ఏసీపీ ఎల్.జీవన్‌రెడ్డిని మాదిగ మేధావుల ఫోరం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఐఎఫ్ గౌరవ అధ్యక్షుడు వేల్పుల రత్నం, అధ్యక్షులు ఆడెపు సురేందర్, డాక్టర్ తడికమళ్ల శేఖర్, సైదాపూర్ మాజీ ఎంపీపీ పాడిశెట్టి వెంకటరాజం, అసిస్టెంట్ ఇంజినీర్ బొరగాల మొగిలి, ఉపాధ్యక్షుడు మేకల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు రేపు ప్రత్యేక శిబిరాలు

చొప్పదండి: మండలంలోని పోలింగ్ బూత్‌ల వారీగా శనివారం, ఆదివారం ప్రత్యేక శిబిరాలు నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నరేందర్ తెలిపారు. ఓటరు జాబితాలలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తారని తెలిపారు. అర్హత కలిగి, ఓటు హక్కు నమోదు చేసుకోనివారు వెంటనే అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయాలి'

సైదాపూర్: తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మొహాలీ నియోజకవర్గ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన అంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

శంకరపట్నం: అర్కండ్లలోని పేదప్రజలకు అంత్యోదయ కార్డులు మంజూరుచేయాలని కోరుతూ సర్పంచ్ అనిత తహసీల్దార్ అనుపమకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గతంలో గ్రామంలోని 25 కుటుంబాలకు అంత్యోదయ కార్డులుండేవని, 2014లో లబ్ధిదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు వాటిని తొలగించారన్నారు. జిల్లాస్థాయి అధికారులకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, తిరిగి కార్డులను మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

నియామకం

రామడుగు: నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన అరపల్లి ప్రశాంత్‌ను నియమిస్తూ శుక్రవారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్లు వీర్ల వేంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

శంకరపట్నం: మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చొరవతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం పలువురికి అందజేశారు. సంబు శ్రీనివాస్, సంబు గట్టయ్యకు ఎంపీటీసీ గాండ్ల తిరుపతి, కోఆప్షన్ మెంబర్ ఖాజాపాషాలు చెక్కులు అందజేశారు. ఇక్కడ రమేశ్, శ్రీనివాస్ గోపి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం తరలింపు

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 60 మందిని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చికిత్సకోసం ఆస్పత్రికి తరలించారు. సొంత డబ్బులతో వారికి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించారు.

కంటి వైద్య శిబిరం

తిమ్మాపూర్: లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లయన్స్ ఐ హాస్పిటల్ రేకుర్తి సహకారంతో మండలంలోని బాలయ్యపల్లె పంచాయతీ పరిధిలోని సాహెబ్‌పల్లిలో శుక్రవారం ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో దాదాపు వందమందికి పరీక్షలు నిర్వహించగా 30 మందికి ఆపరేషన్ అవసరమున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది చిదుర సురేశ్, పెద్ది విద్యాసాగర్, సుధాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, నల్ల లక్ష్మణ్, సాహెబ్‌పల్లి సర్పంచ్ గనమ్మ, నల్లగొండ మాజీ సర్పంచ్ సురేందర్ రావు, దుర్గం శ్రీనివాస్, దన్నమనేని సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- చీమలకుంటపల్లెలో అభివృద్ధి పనులు ప్రారంభం


చీమలకుంటపల్లెలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి

గన్నేరువరం: వ్యవసాయానికి పుష్కలంగా సాగునీటితో పాటు అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోన్న ఘనత బీఆర్ఎస్‌దేనని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని చీమలకుంటపల్లెలో శుక్రవారం గ్రామ పంచాయతీ, ఎస్సీ సంఘం భవనాల నిర్మాణాలకు భూమిపూజ, మున్నూరుకాపు, కుర్మ సంఘం భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కులసంఘాల భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి ద్వారా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా, మండల కోఆర్డినేటర్లు గూడెల్లి తిరుపతి, బద్దం తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మహిళా విభాగం అధ్యక్షురాలు కుసుంబ నవీన, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు, సర్పంచ్ రేఖ, ఉపసర్పంచ్ ప్రకాశ్, యువజన విభాగం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి, వార్డుసభ్యులు, కుల సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ (గులాబీ) జెండా ఎగరడం ఖాయమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. గంగాధర మండలంలోని బూరుగుపల్లి ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండోసారి టికెట్ రావడంతో మండల ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు.

ప్రమాదబీమా చెక్కు అందజేత

మండలంలోని రాంచెంద్రాపూర్‌కు చెందిన ఈరెల్లి లచ్చయ్య అనే పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మృతిచెందగా బాధిత కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా రూ.2లక్షలు మంజూరుకాగా ఎమ్మెల్యే రవిశంకర్ చెక్కును అందజేశారు. ఇక్కడ రామడుగు, కొక్కెరకుంట సింగిల్ విండోచైర్మన్లు వీర్ల వేంకటేశ్వర్ రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

గంగాధర: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని 52 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సర్కారు ఆడబిడ్డలకు అందిస్తున్న కానుక అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

చొప్పదండి: మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల భవనాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహణకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌బాబు, అధ్యాపకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు వినతిపత్రం అందించారు. విద్యార్థులు కూర్చోవడానికి వీలుగా డ్యూయల్ డెస్కులు అందించాలని కోరారు. జూనియర్ కళాశాల భవనాలు శిథిలావస్థలకు చేరుకోవడంతో జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాల భవనాల్లోకి ఇప్పటికే మార్చారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

సైదాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతోపాటు గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని లస్మన్నపల్లి, ఆరెపల్లి సోమారం గ్రామాల్లో పంచాయతీల భవనాలు, ఆరెపల్లి, గర్రెపల్లి తారు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండలంలో అన్ని రోడ్ల నిర్మాణం చేయిస్తున్నట్లు అన్నారు. సోమారం నుంచి గర్రెపల్లిని సొంత గ్రామ పంచాయతీ చేస్తున్నట్లు చెప్పారు. సోమారంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. వెన్కెపల్లిలో ఎంపీడీవో కార్యాలయం వరకు బీటీ రోడ్డు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండోల చైర్మన్లు తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచులు రాములు, పాపయ్య, సుశీల, ఎంపీటీసీ విజయ, తహసీల్దార్ మంజుల, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్' బృందం పర్యటన

గన్నేరువరం: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023లో భాగంగా మండలంలోని ఖాసీంపేట గ్రామాన్ని శుక్రవారం డీడీడబ్ల్యూఎస్ కన్సలెంట్ శ్రీ వాస్తవా, ఎస్ఎస్‌బీజీఎం డైరెక్టర్ సురేశ్‌కుమార్, ఐఈసీ కన్సలెంట్ శ్యామ్‌కుమార్ సందర్శించారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలు, ఇంకుడుగుంతలు, వారసంత, కంపోస్ట్ షెడ్‌లో తడి, పొడి చెత్త ద్వారా ఎరువుల తయారీ, గ్రామ పంచాయతీలను పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులకు గ్రామస్తులు బతుకమ్మలతో స్వాగతం పలికారు. డీపీవో వీరబుచ్చయ్య, డీఆర్డీవో శ్రీలత, ఎంపీడీవో స్వాతి, ఎంపీవో నర్సింహారెడ్డి, యూనిసెఫ్ జిల్లా కో ఆర్డినేటర్ కిషన్‌స్వామి, సర్పంచ్ గంప మల్లీశ్వరి, ఉపసర్పంచ్ బద్దం సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, ఎంబీఎం కో ఆర్డినేటర్లు రమేశ్, ఆయాశాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

వెలిచాలలో..

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామాన్ని కేంద్ర బృందం సభ్యులు సందర్శించారు. గ్రామంలో అభివృద్ధి పనులు, మురుగునీటి కాల్వలు,, మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, హరితహారం, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు పనులను పరిశీలించారు. కమిటీ సభ్యులు సాక్షి శ్రీవాస్తవ, సురేశ్‌కుమార్, శ్యాంకుమార్, డీఆర్డీవో పీడీ శ్రీలతారెడ్డి, డీపీవో వీరబుచ్చయ్య, ఎంపీడీవో భాస్కర్ రావు, సర్పంచ్ సరోజన ప్రభాకర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

అవ్వకు గూడు కల్పించరూ.!

- ఇరవై ఏళ్లుగా చెట్ల కిందే జీవనం
- 'గృహలక్ష్మి'లో ఇల్లు మంజూరు చేయాలని వినతి



ఇల్లందకుంట: మండలంలోని గడ్డివానిపల్లి గ్రామానికి చెందిన గొర్ల ఓదెమ్మ అనే వృద్ధురాలు నిలువ నీడ లేకపోవడంతో చెట్ల కిందే ఒంటరిగా ఉంటోంది. గత ఇరవై ఏళ్లుగా నివాసముంటోంది. గతంలో భర్త వదిలేయడంతో స్వగ్రామం గడ్డివానిపల్లిలోని తండ్రి వద్ద నివాసముంది. తండ్రి మృతిచెందగా అప్పటినుంచి కష్టాలు మొదలయ్యాయి. ఓదెమ్మకు కుమారుడు ఉండగా హనుమకొండలో బస్సు కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బాగోగులు చూసుకోవాల్సిన కొడుకు పట్టించుకోవడం లేదు. గతంలో కూలిన ఇంటి స్థలంలోనే ఉంటూ ఆసరా పింఛన్‌తో బతుకు వెళ్లదీస్తోంది. ప్రభుత్వంతో పాటు దాతలు సహకరించాలని, గృహలక్ష్మి పథకంలో తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ కోరారు.